Regd No. R. NL. 18

విడిప్రతి 75 పైసలు

23-4-1982 శుక్రవారం

ప్రఖ్యాతిగాంచిన
'రేమాండ్స్'
సూటింగులకు
ఆథరైజ్డు డీలర్లు
మాడరన్ స్టోర్సు
ట్రంకురోడ్ - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు గారు

సంపుటి 53 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 16

INFANT JESUS
PUBLIC SCHOOL
DARGAMITTA-NELLORE
PHONE : 4230
• ADMISSIONS
ARE OPEN
• LIMITED NUMBER
OF SEATS

# ముగ్గురు మంత్రులకు ఉద్వాసన?

**కొత్తగా నలుగురికి మంత్రి పదవులు**

✱

**శాఖల మార్పులో భవనంకు అన్నీ ఇబ్బందులే!**

★ హైదరాబాదు లేఖ ★

మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఏప్రెల్ నెలాఖరుకుజరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ చెప్పారు. ఈవిషయమై చర్చించడంకోసం ఆయన ఈనెలలో మళ్లీ ఒకసారి ఢిల్లీ ప్రయాణం పెట్టుకున్నారు. శ్రీ వెంకట్రామ్ ఢిల్లీ యాత్రలోనేకాక, ఢిల్లీలో మకాం పెట్టడంలోకూడా పాతముఖ్యమంత్రులను తలదన్నుతున్నారు. ఆయన ముఖ్యమంత్రి పదవిని స్వీకరించిన అనంతరం రెండు నెలలకాలంలో అరడజనుసార్లకుపైగానే ఢిల్లీ వెళ్ళివచ్చారు. వెళ్లినప్రతిసారి రెండు, మూడురోజులకు తక్కువ మకాంవేయడం లేదు. ఒకసారిఅయితే ఆయన అయిదు రోజులువరుసగా ఢిల్లీలో వుండిపోయాడు. ఈవిషయం రాజకీయవర్గాల దృష్టిలో పడకపోలేదు,

ఇక మంత్రివర్గం విషయానికివస్తే, శ్రీ వెంకట్రామ్ మంత్రివర్గ విస్తరణను చాలారోజులుగా వాయిదావేస్తూ వస్తున్నారు. రాజ్యసభ ఎన్నికల ఫలితాలు తారుమారుకావడం, అసెంబ్లీ ఎన్నికలపై వూహాగానాలు కారణంగా ఈ సమస్య మరుగునపడిపోయింది. అయితే ఎన్నికలు యిప్పట్లోరావని తేలిపోవడంతో అప్పుడు దృష్టి తిరిగి మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపైకి మళ్లింది. మంత్రిపదవులను ఆశిస్తున్నవారుకూడా తిరిగి ముమ్మరంగా తమకార్యకలాపాలు సాగిస్తున్నారు.


మంత్రిపదవులు ఆశిస్తున్న ముఖ్యులు డజనుమందికిపైగానే వున్నారు. అయితే అయిదారుగురికంటె ఎక్కువమందిని వేసుకోవడం ముఖ్యమంత్రికి సాధ్యం కాకపోవచ్చునని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. అదికూడా ప్రస్తుతమంత్రులలో ఇద్దరు, ముగ్గురిని ఆయన తొలగించగలిగితేనే ఇంతమందిని వేసుకోవడం సాధ్యమవుతుందని కూడా వారు అంటున్నారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఇద్దరు లేదా ముగ్గురుమంత్రులను తొలగిస్తారన్న వదంతులు రాజధానిలో ప్రబలంగా వున్నాయి. శ్రీ చంద్రబాబు నాయుడును తొలగించేట్టు చేయడానికి చిత్తూరుజిల్లాలో ఆయన ప్రత్యర్థి శ్రీ ఎన్. అమరనాథరెడ్డి బాహాటంగానే వ్యతిరేక ప్రచారం చేస్తున్నాడు.

కొందరు మంత్రులను తొలగించడమే కాక, మంత్రుల శాఖలలో పెద్దయెత్తున మార్పులుచేయాలనికూడా శ్రీవెంకట్రాంకు ఆయనసన్నిహితులు సలహాలుఇస్తున్నారు. పెద్దయెత్తున మార్పులు, చేర్పులుచేయడం ద్వారా, మంత్రివర్గం ఏర్పాటులో చేసిన పొరపాట్లనుఇప్పుడు సరిదిద్దుకోవచ్చునని, తద్వారా ప్రజలమెప్పు తిరిగిపొందవచ్చునని ఆయన సలహాదారులు పేర్కొంటున్నారు.

—కొరవ 6వ పేజీలో


## శ్రీరామా ఎలక్ట్రికల్స్

చిన్నబజారు - నెల్లూరు-524001
ఫోన్ నెం. 3207 పి. పి.



ఆర్యా!

తే 28-2-82 ది నుండి నెల్లూరు, చిన్నబజారులో శ్రీరామా జనరల్ స్టోర్సు ఎదురుగా శ్రీరామా ఎలక్ట్రికల్స్ షాపు నూతనముగా ప్రారంభించి యున్నాము.

మా వద్ద టోకుగాను, చిల్లరగాను, మన్నికకు, నమ్మకకు ప్రసిద్ధిగాంచిన అన్ని కంపెనీల బల్బులు, ట్యూబ్‌లైటు సెట్లు, సీరియల్ సెట్లు, మేలురకం కంపెనీల వైరింగు పరికరములు, జంక్షన్ బాక్సులు టేబుల్ ల్యాంపులు అన్ని రకముల కరెంటు సామానులు సరసమైన ధరలకు లభించును.

మీరు దయతో మా షాపుకు విచ్చేసి మా వ్యాపార పురోభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాము.

రామా ఏజన్సీస్, మరియు శ్రీరామా జనరల్ స్టోర్సు
చిన్నబజారు, నెల్లూరువారి అభివందనములతో

మీ రాక కెదురు చూచువారు
శ్రీరామా ఎలక్ట్రికల్స్



15 తేదీ కె. ఆర్. ప్రింటర్స్ ప్రారంభోత్సవం జరిపి, మెషినరి చూస్తున్న రెవిన్యూ మంత్రి జనార్దనరెడ్డి -ప్రక్క చిత్రం: పూలమాలలతో తనకు స్వాగతం చెప్పిన ప్రెస్ యజమాని కోసలరాంను హార్దికంగా అభినందిస్తున్న జనార్దనరెడ్డి.

# మన శాస్త్రవేత్తల శక్తికి గీటురాయి ఇన్‌సాట్!

చండి జగన్నాథం

అంటార్కిటికా (దక్షిణ ధ్రువం)లో సాధించినది ఘన విజయమైతే, ఇన్‌సాట్ (Indian National Satellite) ప్రయోగం మన సైంటిస్టుల శక్తికి గీటురాయి అని చెప్పవచ్చును.

ఇంతేగాక Collaboration-Swadeshi అనే అధునాతన భారతీయ ప్రక్రియకు సాఫల్యాన్ని చేకూర్చిన మన కార్యమనికూడా దీనిని శ్లాఘించవచ్చును.

స్వయంశక్తిపై ఆధారపడి కార్యక్రమాలను సాగించుకోవడమే ఉత్తమమైన పద్ధతి. కాని, మానవులనేవారు మానవులుగా జీవిస్తూ, పురోగమించవలెనని భావిస్తే, సాయంతోకూడిన స్వయంశక్తి కృషిని ఈ ప్రపంచంలో అందరం కలిసి ఒక కళగా, ఒక సైన్సుగా (విజ్ఞాన మార్గంగా) అభ్యసించక తప్పదు.

ఇక మన ఉపగ్రహ కార్యక్రమాన్ని వివరించుకుందాం. ఇటువంటి కార్యక్రమాన్ని సాగించిన మనదేశం ఆరవది. ఇంతకుపూర్వం అమెరికా, సోవియట్ యూనియన్, కెనడా, ఇండోనీసియా, జపాన్ వార్తాప్రసారాలకోసం ఉపగ్రహాలను తయారుచేసుకున్నాయి.

మన ఉపగ్రహం బహుళార్థసాధకం. విద్య, వ్యవసాయ, వాతావరణ రంగాలకు అమూల్యమైన వృత్తాంతాలను సేకరించి పెడుతుంది. గంటకు రెండుసార్లు ఢిల్లీలోని వాతావరణ కేంద్రానికి వాతావరణ వృత్తాంతాన్ని అందిస్తుంటుంది. తుఫానుల విషయంలో ఒక్కొకసారి మనలను పెడమార్గం పట్టించే వృత్తాంతం అందుతూవుంటుంది. అది కనిపెట్టి, జాగ్రత్తగా ఇన్‌సాట్ ద్వారా నిజమైన అంకెలను, సంజ్ఞలను తెలుసుకోవడం సాధ్యమని అంటున్నారు. భూకంపాల సంగతి ముందుగా తెలుస్తుందని అంటున్నారు.

ఈ తొలి భారతీయ ఉపగ్రహం బరువు 1180 కిలోగ్రాములు. ఎత్తు ఒక ఇంటి ఐదవ అంతస్థు ఎంతో అంత.

దీనిని అమెరికాలో తయారుచేశారు. అక్కడి ఒక స్థావరం (Cape Cancrival) నుంచి పైకి లేవదీశారు. దానికి అనుబంధమైన కేంద్రాలన్నిటికీ పరికరాలు భారతదేశంలోనే తయారైనవి. ఉపగ్రహ ప్రాజెక్టు రూపకల్పన అంతా ఇక్కడే జరిగింది.

దీని భూతలకేంద్రాలకు కావలసిన ఎలెక్ట్రానిక్ పరికరాలన్నిటినీ భారతీయ సంస్థలే సప్లయిచేసినవి. ప్రభుత్వ, ప్రయివేట్ రంగ సంస్థలనేకం ఈ కృషిలో పాల్గొన్నవి. ఐ.టి.ఐ. (బెంగుళూరు) మల్టిప్లెక్స్ సాధనాలు, సింగిల్‌ఛానల్ పెర్ కారియర్ సామగ్రిని సప్లయిచేసింది. ఎనిమిది కోట్ల 32 లక్షలరూపాయల విలువగల ఇన్‌సాట్ ప్రాజెక్టు పరికరాలను ఐటిఐలో చేస్తున్నారు. ఇప్పటికి రమారమి అయిదుకోట్ల రూపాయల విలువగల సాధనాలను ఆ సంస్థ చేసియిచ్చింది.

నూనె - సహజవాయువు సంస్థ (ONGC) మూడు కేంద్రాలను సిద్ధంచేసింది. ఇందుకవసరమైన పరికరాల సప్లయిలో కూడా ఐటిఐ భాగస్వామి. ఏంటెన్నాకు మూలమైన సామగ్రిని ECIL సమకూర్చింది. జబల్పూరులో తపాలా శాఖ ఫ్యాక్టరీ కొన్ని పరికరాలను అమర్చింది. భారత వాతావరణపరిశోధనశాఖ వృత్తాంతాలకు సేకరించే ప్లాట్‌ఫారాలకు (వేదికల వంటి నిర్మాణాలకు) సెన్సార్లను, అందుకు సంబంధమైన ఎలెక్ట్రానిక్ పరికరాలను అందించింది. అందిన అంకెలను జ్ఞప్తిలోవుంచుకొని వెల్లడిచేయడానికి ఉపకరించే మదింతమైనసాధనాలను గుజరాత్ ఎలెక్ట్రానిక్ కార్పొరేషన్ పంపింది. అహ్మదాబాదులోని అంతరిక్ష పరిశోధనకేంద్రం సాంకేతికప్రజ్ఞను అందజేసింది. కేరళ ఎలెక్ట్రానిక్ కార్పొరేషన్ ద్వారా రేడియోస్టేషన్లమధ్య సంబంధాన్ని కల్పే సామగ్రి వచ్చింది. భూతల కేంద్రాలలో ప్రత్యేకంగావినియోగించే S-Band Television Receiver సెట్లను భారత్ ఎలెక్ట్రానిక్స్ లిమిటెడ్ సప్లయి చేసింది.

టెలిఫోన్ వాడుకునే మనందరికీ ఒక శుభవార్త. అరసెకనులో మనం "హలో" అన్నతర్వాత జవాబువస్తుంది. ఇతరుల సంభాషణలు మనకు వినిపించవు. ఇది

—కొరవ 8 వ పేజీలో

శ్రద్ధాంజలి



లీలాకుమారి M.A.

జననము : 28-1-1956 మరణము : 22-4-1981

నిన్ను కోల్పోయిన దురదృష్టవంతులం. నువ్వు మళ్ళీ కన్పింటావనుకునే దురాశాపరులం. నిన్ను తల్చుకోని రోజులేదు, నిన్ను మరవడం సాధ్యంకాదు. ఈ బాధలో నీ స్మృతులలో కాలం గడుపుతున్నమేము నీఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిస్తున్నాం

నీ కిదే మా శ్రద్ధాంజలి

ప్రేమతో- నీతల్లిదండ్రులు జయలక్ష్మి, బుచ్చిరాజు నీ చిన్నారిపాప రుక్మిణి, నీ భర్త, నీ అన్నయ్యలు, అక్క, చెల్లెలు.

ఏ దేశ మేగినా

# అమెరికాలో నెల్లూరు చిరుశాస్త్రజ్ఞుడు రామకృష్ణ

హెచ్చుతక్కువ ముప్పయ్ సంవత్సరాలుగా అమెరికాలో స్థిరపడి, రసాయన శాస్త్రజ్ఞుడుగా వివిధవిశ్వవిద్యాలయాలలో, యునెస్కోవంటి అంతర్జాతీయ సంస్థలలో పనిచేసి కీర్తిగడించిన నెల్లూరీయుడు ప్రొఫెసర్ కె.వి.ఎస్.కృష్ణమూర్తిగారితో ప్రారంభమైన ఈ శీర్షికలో యిప్పుడు ఆయన కుమారుణ్ణే పరిచయంచేస్తున్నాము.

రామకృష్ణ ముప్పయ్యేళ్ళ యువకుడు, పుట్టింది భారతదేశంలోనే అయినా, చిన్ననాటి చదువంతా అమెరికాలోనే గడిచింది. టెక్సాస్‌లో హైస్కూలు విద్యముగిసిన



తర్వాత, స్వదేశంవచ్చి, మద్రాసు క్రిస్టి

—కొరవ 8 వ పేజీలో

స్మృత్యంజలి



మరపురాని మహామనిషి, మా శ్రేయోభిలాషి

పొన్నలూరు కోటారెడ్డిగారు

( మాజీ మున్సిపల్ ఛైర్మన్-గూడూరు )

పరమపదించి 23-4-82 కు మూడు సంవత్సరాలు గడచింది తృతీయవర్థంతి సందర్భంలో వారికి స్మృత్యంజలి ఘటిస్తున్నాము.

బి. వి. జి. రెడ్డి ప్రొప్రయిటర్

B. V. G. Exports, Gudur

మరియు సిబ్బంది

పొదలకూరు గ్రామ పంచాయతీ కార్యాలయం

R.O.C. No. 24/82. 19-4-82 తేది

## టెండరు నోటీసు

పొదలకూరు గ్రామపంచాయతీకి 1982 - '83 సంవత్సరమునకు ఈ క్రింది కనుబరచిన లైటింగు సామాన్లు మరియు స్టేషనరీ సామాన్ల సప్లయి చేయుటకు టెండర్లు 5-5-82 తేది బుధవారము మధ్యాహ్నం 3 గంటలకు దాఖలు చేయవలసినదిగా కోరడమైనది. ఇతరవివరములు పంచాయతి కార్యాలయములో తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | వివరము | ధరావత్తు |
|---|---|---|
| 1. | వీధి దీపములకు 4 అడుగుల ట్యూబులైట్లు | |
| 2. | 40 వాట్స్ మరబల్బులు బోరులు, స్టార్టర్లు, హోల్డర్లు వైరు పై వస్తువులు సప్లయి చేయుటకు ఫిలిప్స్ కంపెనీ వారుకాని లేక వారి అనుమతి పొందినడీలర్సు మాత్రం టెండర్లు దాఖలు చేయవలయును. ముఖ్యముగా ఫిలిప్స్ కంపెని బల్బులు లేక H. M. T. బల్బులు సప్లయికి ప్రిఫరెన్సు ఇవ్వబడును- | రు. 100/- |
| 3. | స్టేషనరీ సామానులు సప్లయి చేయుట | రు. 25/- |

టెండర్లు పొదలకూరుకు సామాన్లు చేర్చుటకు చేయవలసినది.

-యస్. రాధాకృష్ణారెడ్డి,
కార్యనిర్వహణాధికారి.

# బమ్మెర పోతన

డాక్టర్ బోయి భీమన్న

బాల రసాల సాల నవ
పల్లవకోమలమైన పాహితి
శైలిని తెల్గువారి కిడి,
స్వాదుసుధా భసకమ్ములైన వ
ద్యాలనుహార్చి, కమ్రకవి
తా జనకత్వముగొన్న రమ్య కా
వ్యాలయమూర్తి! భక్తిరస
పాలిక! పోతన! నీకుమ్రొక్కెదన్

నీపాదకమల సేవకు
నీహృద్యానమురెగొంటి! నీ నిజరూపా
రూప జ్ఞానము కవితా
తాపసమందార! నాకు దయసేయగదే!

లలితస్కంధము, కృష్ణమూలము, శుకా
లాపాభి రామమ్ము, మం
జులతా శోభితమున్, సువర్ణ సుమన
స్సు జ్ఞేయమున్, సుందరో
జ్జ్వల కృత్తంబు, మహాఫలంబునగు తద్
వాక్ శ్రీని మా తెల్గుతో
పలుకున్ చెప్పిన పోతనా! రసవశి
ష్టా! నీకు మత్ప్రాంజలుల్!

క్షోణితలమ్ము నెన్నుదురు
సోకగ మ్రొక్కి, రసైక సైకత
శ్రోణిని వాణినిన్ గొలిచి,
శోభిలజేసితి వాంధ్రసాహితిన్:
నీలు నీపదార్థములు,
విశ్వప్రహాదీ! భవదీయ పాలి పా
రాణి ధరించి సంస్కృత పు
రాణము తెల్గున కావ్యమయ్యెహో!

పలికెడిది భాగవత, మిది
పలికించెడివాడు రామభద్రుండనుచున్
తెలుగున అపౌరుషేయత
వెలయించిన పోతనర్షి! వేవేల నతుల్!

ఎట్టి తపంబు చేసెనొ,
ఎట్టి మహార్థము లబ్ధమయ్యెనో,
ఎట్టి ధనంబు లర్థులకు
ఈబడెనో తొలిజామునందు! రా
యట్టి అదృష్టహీనునకు
ఆది మునీంద్రుల వంశధారలో
బొట్టయినన్ లభించె, కవి
పోతన! నీ చరణాబ్జ సేవనన్!

మందార మకరంద మాధుర్యమునదేలు
మధుపంబు నీ అర్థ్య మానసంబు!
నిర్మల మందాకినీ వీచికలదూగు
రాయంచ నీ పద్యరాపలిల.

లలిత రసాలపల్లవఖాదియై చొక్కు
కోయిల నీకల్ప గుంఫనమ్ము.
పూర్ణేందు చంద్రికా స్ఫురితచకోరము
నీకావ్యసుధ గ్రోలు నిఖిలజగము.

కవితయునవిద్దియొ చెప్పె, కావ్యమనగ
నిద్దరని భాగవతము రచించిచూపి,
ప్రతి తెలుగుప్రాణి నుద్ధరించితివి! పోత
రాజ! నీకంటె మాకు న్వర్దాత యెవరు?

పండితులు రాలు, పామరుల్ పెండిరాలు,
కలిపివాడవు రెండువర్గముల నొకట!
యతులయిన మీదకర్గనే మతము, కులమా?
పగిరి విప్లవకవి దేవి! ప్రణతినీకు!

శ్రీ పంచులు, ఐంద్రిత సం
తానంబులు, కల్మపాంధతమస మహౌదార్య
ద్వీపంబులు, బృందావన
దీపంబులు, పోతరాజ! నీపద్యంబుల్!

ఐందుగలవందురేవను
వందేహములేల? చేవె, సర్వాంధ్ర హృది
బృందనలో? రసకవితా
వందములో? పోతనా, జనశ్రేయములో?

శుకపిక శారికానికర కూజిత వనం
తాంచిత శీతలోద్యానములను,
కలహంస సారస క్రైరవ మధుప వి
స్తార శోభిత వర సరసులను.
కలమారి సస్యవంకుల పరేక్షుక్షేత్ర
పరమ శరమ్మరీ ప్రాంతములను,
గిరి సానుపతిత నిర్ఝరకణ సందోహ
సంతత హేమంత సమయములను.

ఎందు జూచి ద్వారకను వర్ణించినావో
అందే మేముంటి మీనాడు అంధులమయి!
పదవులను గోరి పోటీలు పడుట తప్ప
పోతనా! మాకు వేరొండు నీతిలేదు!


అలవైకుంఠ పురంబులో, నగరిలో
ఆ మూల సౌధంబు దా
పల, మందార వనాంతరామృత సరః
ప్రాంతేందు కాంతోప లో
త్పల పర్యంక రమా వినోది గని! ఆ
ర్త ప్రాణమున్ గోరి! ఈ
వలకున్ చెప్పిన శక్తి నిది! కవిదే
వా! ధన్యు లాంధ్రీ ప్రజల్!

మధుర హృదయము, శృంగార మధురభక్తి
మాధవాద్వైత, మిది మానవాది పథము;
పోతనా! నీవు దున్నిన పొలమునుండి
మట్టి వికసించినది దివ్యమానవునిగ!

# పొరపాటేమీ లేదు-
# 90 రోజులకే పండింది!

కోవూరు నుండి శ్రీ కె. ప్రభాకరరెడ్డి టి. జె. జిల్లా వ్రాస్తున్నారు–

"19-3-82 జమీన్ రైతులో 6187 వరిరకం 60 రోజులకే వెన్ను తీసింది అంటూ వ్రాశారు. నేనుకూడా 3116, 6187 రకాలు వి.సి.కెలో 10-2-82 నారు పోసి వేసివున్నాను. కాని ఆ రెండింటిలో ఏదికూడా ఈరోజు (13-4-82) వరకు వెన్నుతీయలేదు. దానితోపాటు వేసిన (13-9-69, 1444 లలో వన్ను వెన్ను ఎక్కువైనా కిపపడుతున్నది కాని




కొత్త రకాలలో ఎక్కడా వెన్ను లేదు.

"మాకు ఇచ్చిన లిటరేచరులోకూడా ఈ రెండూ 120 రోజుల పంట అని ఉంది. అందుకని మా పత్రికలో ఇచ్చిన దాట్లో ఎక్కడో పొరపాటున్నట్లుంది".

ఇదీ ప్రభాకరరెడ్డిగారి జాబు. మొట్టమొదటగా చెప్పదలచింది- పత్రికలో ఇచ్చిన దాంట్లో ఎటువంటి పొరపాటు లేదు: అందులో వ్రాసింది ప్రతి అక్షరమూ కరెక్టు. విత్తనం నంబరు వ్రాసుకోవటంలో పొరపాటేమైనా జరిగిందనుకో దానికి, ఆ పంటిలోవున్న నంబరే వ్రాసుకోవడం జరిగింది: ఆ తర్వాత విత్తనా

—కొరవ 10వ పేజీలో





న్యూ మోడల్
ప్రెస్టీజ్
ప్రెషర్ కుక్కర్లు

బాబు ఎలక్ట్రానిక్స్
కాపురెడ్డి, నెల్లూరు

యూసఫ్ డ్రెస్సెస్
19, అలగం వెంగళరావు బిల్డింగ్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు ఫోన్: 4896

మావద్ద అన్నిరకములైన రెడిమేడ్ దుస్తులు, గౌన్లు, మాక్సీలు, మినీఫ్రాక్స్, స్లైక్‌లాన్, బాబాసూట్స్, లంగాలు, బనియన్లు, స్కూల్ యూనిఫారములు, నవీన్ క్రొత్త రకములు, అధునాతన డిజైనులలో వివిధవయస్సులవారికి అందుబాటులో లభించును
హోల్‌సేల్ ధరలకుకూడా మావద్ద లభించును
కర్ప్స లుంగీలు, మైలేడీ బ్రాసియర్స్, నాయుడు హాలు బ్రాసరీలు, వక్స్ ఒ-పాట్ బ్రాసరీలు మా ప్రత్యేకత-
దయచేసి ఒకసారి విచ్చేయ ప్రార్థన.

PHONE : 4670 to 4679
హోటల్ సింహపురి
హై క్లాస్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్
రైల్వేస్టేషన్ రోడ్ - నెల్లూరు.

నూతన భోజన వసతి గృహము అత్యున్నత సౌకర్యములతో అనుభవజ్ఞులైన పనివారలతో నలభీమపాకాన్ని మరపించే రుచి, శుచి కలిగిన శాకాహార వంటకాలతో మీ అందరికి తృప్తి కలిగించటానికి అందరికి స్వాగతం పలుకుతూంది హోటల్ సింహపురి.

సింహపురీయులకు శుభవార్త

వేసవికాలములో పగలంతా అలసి సొలసిన మీకు చక్కనిచల్లని సాయంకాలము హాయిని కలిగించే సింహపురి ఉద్యానవనములో స్పెషల్ వెజిటేరియన్ డిషెస్‌లతో మనస్సును ఆనందపరిచేందుకు వీనులకు విందుజేయు మ్యూజిక్‌తో సాయంకాలము 5గం. నుండి రాత్రి 10గం॥ వరకు క్విక్ సర్వీసులతో మరియు కార్ సర్వీసులతో డిన్నర్లకు టీ పార్టీలకు అందరికి అందుబాటులో అటు రైల్వేస్టేషన్‌కు యిటు బస్టాండ్‌కు అతి దగ్గరలోవున్న సింహపురి లాన్ సుస్వాగతం పలుకుతూంది. తప్పక విచ్చేయవలసినదిగా కోరుతున్నాము.

-నూతన మేనేజ్‌మెంటు.

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర



75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో
ఉచిత వైద్య సలహాకు
క్రింది కూపన్ నింపి విలాసమునకు
పంపుము పుస్తకము మీ భాషలో పంపుడు
పేరు ____
విలాసం ____
____ PIN ____
కేసరి కుటీరం ప్రైవేటు లిమిటెడ్
[illegible]

# శివారెడ్డి పద్యాలు

### వేసుంటపాడు

రమణజయంతి

ఉపదేశించిన వేదాంతివి.
పట్టరాని బ్రహ్మవేత్తవు. నీలో
లు శమహారములు రమణా!
సుందరమ్మకుమారా! నీకు నొదలపొత్తు!

లోకమునకు మన్కకై సత్యమిచ్చావు.
మర్కటమును పేర్కి మనిషివావు
తగ్గుమొగ్గి తారతమ్యాలు నీలోవ
కానరావు మచ్చుకేని రమణ!

బంగారాలు, భోగభాగ్యాలు నీ పాద
సేవకీడుగావు. రావుమెంట
పార్శ్వభాముడేని పచ్చేదిభాయమ్ము
తొలబొమ్మ మంటిపాలుకడకు!

క్రాంతిశగ్గలేదుభార్యబిడ్డలపైన.
పడలేదుమోజు సంపదలపై.
మెగిరిపోద్దిపిలక ఏనాడొ గూడిడ
పరిపోద్ది. ఏదిదారి రమణ!

ఏమి అఖండానందా!
మనిషినుతింతు కవిని యెట్లస్తుతింతూ?
పామరుడనేను, మా యీ
గ్రామానికి నీదురాక జ్ఞానపతాకా!

### వృత్తి కళాకారులు

వస్త్రరి జమునమ్మంటే
ముస్తాబై నేనుకాస్త ముందేరొయ్యా
వస్త్రాభ్రతుకుతు, జమునొక
మోవ్దరుగావుంది కాస్త ముదురెక్కిందీ!

మల్లెమాలతీలు, మధురాతిమధురాలు,
అతిము తైయాలు ఆంధ్ర నీని
తార జమున భాషితాలు సౌభాగ్యాలు
విందుభోజనాలు వీనులవకు!

నీనితారలంటి చెవిగోనుకుంటుంది
ఆంధ్రబోరతనమ్ము అమ్మజమున
అడిగినన్ని వరము లానాటికావాడె
అనుగ్రహించె మంత్రి కూరయాది!

కె. ఆర్. (ప్రింటర్స్)

ఆఫీసర్ల చుట్టు అవ్వాయి! నీవింక
తిరగబల్ల కొలువుకొరకు బొయ్య,
అమ్మమిషను పెట్టు. అప్పైతెవింటేస్తి?
తిరిపోద్ది వారంతిరక్కముందె.

కోసలరామా! వింటని
ఆశకర్త పరుగులెత్త అదాపాదా
మోసంగిరుడా. యీరెండ
జ్యోసెటికి కవికినాకు జుల్మానాంటూ?

### బోయి భీమన్న

ఆదరవముమీదు అతీనులవిచాలు
నాటుపురముకవికి నాకు పర్సు
అవసరంల తాము అంపియ్యవక్కర్ల
మాటకన్న, దబ్బు మాకుచేత?

## ఇన్‌శాట్

(3 వ పేజీ తరువాత)

విజంగా విప్లవమే.

ఆకాశవాణి హైద్రాబాదు, ఉపగ్రహం ద్వారా ప్రసారాలకు ఒకముఖ్యమైన కేంద్రంగా సెలెక్షన అయినది.

మన రాష్ట్రంలో ఉపగ్రహ టి. వి. ప్రసారాలు, హైదరాబాదు, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలలో ప్రసారమంగావుంటవి.

1983 లో ఇంకో ఉపగ్రహం అమెరికాలోనే సిద్ధమై, ప్రయోగమవుతుంది. ఆతర్వాత ఇక్కడనే ఉపగ్రహాలు నిర్మించగలవని అంటున్నారు.

హసన్ (కర్ణాటక) లోని మాస్టర్ కంట్రోల్ కేంద్రం చెడిపోయిన పిరాంగ్ ఎంటెన్నాను సరిచేసి పైకక్ష్యలోకి ఉపగ్రహాన్ని నెట్టింది. అంతకుముందు వాతావరణం సరిలేక ప్రయోగం ఆగింది. ఏప్రెల్ 8 తేదీన (1982) ప్రయోగంకావలసినది పదవతేదీన అయినది;

త్వరలో 35,700 కిలోమీటర్ల ఎత్తున ఒక స్థావరంలో ఉపగ్రహాన్ని నిల్పుతారు. ఈలోగా రెండుకక్ష్యలు దాటివచ్చింది ఉపగ్రహం. దీని ఆయుర్దాయం ఏడేండ్లు.

దీనికి 267 కోట్లరూపాయలు ఖర్చవుతవి. ఇందులో 113 కోట్లరూపాయలు ఉపగ్రహ ప్రాజెక్టుకు. ఇతర అందరంకలకు మిగిలినసొమ్ము వ్యయం కాగలవు. ఇందుకు తగిన ప్రతిఫలం మనకు దక్కుతుందని మన నిపుణుల అంచనా.

లోగడ మనం ప్రత్యేకప్రయోజనాలకై ప్రయోగం చేసిన ఉపగ్రహాలచరిత్ర వినదగినది, ఆర్యభట (1180 కె.జి. ల బరువు) 1975 ఏప్రెల్ 10 న పైకి పోయింది. తర్వాత భాస్కర-1, భాస్కర-రెండు ప్రయోగమైనవి. వీటికి సాయం చేసింది సోవియట్ యూనియన్. ఆపిల్ (Apple) ప్రయోగంలో యూరపియన్ స్పేస్ ఏజన్సీ (European Space Agency) సాయపడింది,

తుంబా రెండు రాకెట్లకు అమెరికా, రష్యా, ఫ్రెంచిసీమలు తోడ్పడినవి. శ్రీహరికోటనుంచి వెళ్ళిన రెండురాకెట్లకూ సాయం లభ్యమైనది.

మన సైంటిస్టు కృషి ఫలించి ఇన్సాట్ ప్రయోజనాన్ని మనం పూర్తిగాపొందగలమని ఆశింతాం.

## ఏదేశమేగినా

(9 వ పేజీ తరువాత)

యన్ కాలేజిలోగాలితగణితశాస్త్రంలోను, తర్వాత రసాయనశాస్త్రంలోను ఎం.ఎస్‌సి డిగ్రీలు పొందాడు. వాటితోపాటు ఇంగ్లీషులో బంగారు పతకంకూడా తెచ్చుకున్నాడు.

ఆ డిగ్రీలతో తృప్తిపడివుంటే, రామకృష్ణ ఈపాటికి ఏకాలేజిలోనో లెక్చరరై, జీతాలకోసం సమ్మెచేయడంలోనో, ప్రయివేట్ల వేటలో దారాలు సంధిస్తూనో వుండేవాడు. కాని రామకృష్ణలోని జ్ఞానతృష్ణను ఈ యూనివర్శిటీ డిగ్రీలు, ఈ బంగారుపతకాలు చల్లార్చలేదు.

అందువల్లనే ఆయన తిరిగి అమెరికా వెళ్ళి, మేరిల్యాండ్ విశ్వవిద్యాలయంలో రసాయనశాస్త్ర పరిశోధన ప్రారంభించాడు. అంటార్కిటిక్ కార్బొనేషియస్ కోన్‌డ్రైట్స్‌కు సంబంధించిన విశ్లేషణాత్మకపరిశోధన (Organic Analysis of the Antarctic Corboneceous Chondrites) చేసి, పిహెచ్. డి. పొందాడు. రసాయనశాస్త్రంలో చాలా జటిలమైనవిషయంగా పేర్కొంటారు దీన్ని. ప్రకృతిసహజంగా లభ్యమవుతున్న ఒకేఒక ప్రీబయోటిక్ మోలిక్యూల్ (Prebiotic Molecule) ఈ కార్బొనేషియస్ కోన్‌డ్రైట్ అన్నది. అంటార్కిటిక్‌ప్రాంతానికిచెందిన మూడు కోన్‌డ్రైట్స్‌మీద రామకృష్ణపరిశోధన సాగించాడు; ఐదేళ్ళ నిరంతర పరిశోధనతర్వాత డాక్టరేట్ పొందాడు.

రామకృష్ణ పట్టుదల, మేధస్సు, విజ్ఞాన గవేషణాసక్తికి ప్రొఫెసర్ కృష్ణమూర్తిగారి ప్రోత్సాహం, ఆదర్శం మార్గదర్శకాలయ్యాయి. తండ్రి అడుగుజాడల ననుసరించిన రామకృష్ణ, చిన్న వయస్సులోనే శాస్త్రజ్ఞుడుగా గుర్తింపు పొందగల్గాడు. ముప్ఫయ్యేళ్ళ వయస్సులోనే ఒక భారతీయ శాస్త్రజ్ఞుడు 'నాసా' వంటి అంతర్జాతీయ సంస్థలో సైంటిస్టు కావడమన్నది చిన్నవిషయమేమీకాదు, అటువంటి అరుదైన అవకాశం లభించిన రామకృష్ణకుఉజ్జ్వలభవిష్యత్తుండగలదని వేరుగా చెప్పనవసరంలేదు.




నెల్లూరుజిల్లా, బుచ్చిరెడ్డిపాళెంలో వేంచేసియుండు శ్రీ కోదండరామస్వామివారి

## జీర్ణోద్ధరణ - మహాసంప్రోక్షణ మరియు బ్రహ్మోత్సవములు

27-4-1982 నుండి 30-4-1982 వరకు జీర్ణోద్ధరణ - మహా సంప్రోక్షణలు.

(30-4-1982 ఉదయం 9-00 గంటలలోగా మహా సంప్రోక్షణ)

30-4-1982 నుండి 10-5-1982 వరకు బ్రహ్మోత్సవము

### బ్రహ్మోత్సవ కార్యక్రమము

| | |
|---|---|
| 30-4-1982 | అంకురార్పణ |
| 1-5-1982 | ఉదయం ధ్వజారోహణ<br>రాత్రి శేషవాహన ఉత్సవం |
| 2-5-1982 | ఉదయం సూర్యప్రభ ఉత్సవం<br>రాత్రి హంసవాహన ఉత్సవం |
| 3-5-1982 | .. వ్యాళివాహన ఉత్సవం |
| 4-5-1982 | .. హనుమంతసేవ |
| 5-5-1982 | .. గరుడసేవ |
| 6-5-1982 | సాయంత్రం కల్యాణము, ఉత్సవము<br>రాత్రి యేనుగవాహన ఉత్సవము |
| 7-5-1982 | ఉదయం 8 గం. రథ ఉత్సవము<br>సాయంత్రం తెప్ప ఉత్సవము<br>రాత్రి పొన్నమానుసేవ |
| 8-5-1982 | రాత్రి గుర్రపు వాహన ఉత్సవము - అలకలతోపు |
| 9-5-1982 | తీర్థవాది, ధ్వజావరోహణమ్ |
| 10-5-1982 | ఏకాంతసేవ |

4-5-82 నుండి 7-5-82 వరకు ప్రఖ్యాతిచెందిన నాదస్వరపార్టీవారి వాయిద్యము. 1-5-82 నుండి 8-5-82 వరకు నెల్లూరు, ఆర్.జి. కుప్పుస్వామి పార్టీవారి బ్యాండు వాయిద్యం. భక్తులెల్లరు విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించి ధన్యులగుదురని కోరుచున్నాము.

వంశపారంపర్య, ధర్మకర్తలు.

# ప్రతాప్‌తో రాధిక ప్రణయం!

ప్రేమకలాపాలను, వ్యక్తిగత జీవితాలను కూడా ప్రచారసాధనాలుగా చేసుకుని, పరిశ్రమలో మార్కెట్, ప్రేక్షకుల్లో గ్లామర్ పెంచుకోవడంలో హిందీ తారలది అందెవేసినచేయి. ఈరోజుల్లో ప్రతితారకూ ఒక ప్రేమాయణం వుండి తీరుతుంది. పలానాతార పలానా నటుడితోనో, పలానా రచయిత లేదా నిర్మాతతోనో ప్రేమలో పడిందని; ఇద్దరూ ఒక్కనిమిషం మరొకరు వుండలేకపోతున్నారని; ఏ హోటళ్లలోనో, మరెక్కడనో రహస్యంగా కాలక్షేపం సాగిస్తున్నారని కథలల్లడానికే కొన్ని పత్రికలున్నాయి బొంబాయిలో! తారలు పనిగట్టుకొని ఈ ప్రేమకలాపాలకు ప్రచారం యిప్పించుకుంటుందనితెలిస్తే, ఇక అమెను గిరాకీ కొంటుంటారట. అందువల్లనాస్కాయి వార్తల్లో తగ్గిపోతుందని అంటారు. అందువల్లనే ప్రముఖంగా వుంటూ, ప్రజల దృష్టిని చాలామంది తారలు తమ ప్రేమాయణాల్ని ఆకట్టుకోగల్గుతున్నారు. అంటే బొంబాయి వాళ్ళ వీళ్లైంతవరకు రవ్వకెక్కుదిన్న సినీరంగంలో ప్రేమకూడా ఒకవ్యాపారమై కూడా కాపాడుకొంటారు. పోయిందన్నమాట!

మద్రాసు చిత్రరంగంలోకూడా ప్రేమా యణాలు లేకపోలేదుగాని, వీటికి అంతబాగా రాకపోయినా, తెలుగులో కొంచెం ప్రేమకలాపాలకు చాలాతేడా మంచినటిగా గుర్తింపు, డిమాండ్ తెచ్చుకొని వుంది. ఇక్కడ ఒకతార ప్రేమాయణంలో గట్టిన రాధిక తమిళనటుడు ప్రతాప్ పోతన్‌తో ప్రేమలోపడిందట! అడిగిన వాళ్లకు 'అవ్వ! అదేంలేదు'ని అమె చెబుతున్నా, వీళ్ళ ప్రేమాయణంగూర్చి అంతా చెప్పుకొంటున్నారు. రాధికకి తె

ఇవా ఇటీవల రాధిక ప్రేమాయణం వార్తల్లోకి ఎక్కనే ఎక్కింది. తెలుగు

ఎం. ఆర్. రాధా కుమార్తె, ఎ చేకాల్లో చదివింది. మంచి సంస్కారవతి. ప్రతాప్ విలక్షణమైన వ్యక్తిత్వంగలవాడు, అతను సినిమానటుడులాగా ఆడంబర జీవితం గడపడు. చాలా సాదాగా, సహజంగా వుంటాడు. మంచి హుందాతైనవాడు.

మరి రాధిక ప్రతాప్ పెళ్ళాడతారా? ఏమో; ఎవరూ చెప్పలేరు. కాని మద్రాసులో తారకు పెళ్లి ఒక వృత్తిబంధకమవుతుందని-జయసుధలాంటి ఒకరిద్దరికితప్ప. రాధిక మాదిరిగా 'రహస్య ప్రేమాయణాలు' జరుపుతున్నతారలు మరికొందరు లేకపోలేదు. అంబిక మలయాళ నటుడు శంకర్‌తో ప్రేమకలాపాలు సాగిస్తూందని; ఇద్దరూ త్వరలో పెళ్ళి చేసుకో

-కొరవ 10వ పేజీలో

# హైదరాబాద్‌లో కృష్ణ స్టూడియో!

అందరి దృష్టి ఎన్. టి. రామారావు గారి మీదనుంచి కృష్ణమీదికి మరలింది. రామారావుగారి రాజకీయ రంగ ప్రవేశం కాదు యిప్పటి చర్చనీయాంశం; కృష్ణ హైదరాబాదులో నిర్మించబోతున్న అధునాతన స్టూడియో యిప్పుడు పరిశ్రమలో ఆసక్తి రేకెత్తిస్తూంది.

స్టూడియో నిర్మించడం పెద్దవిశేషమే అయినా, ఆ నిర్మిస్తూంది కృష్ణ కావడంతో అది మరీ పెద్ద విశేషమై కూర్చుంది ఎందువల్లనంటే, కృష్ణ కార్యసాధకుడు. పట్టుదలకు మారుపేరు అయన. అనుకున్నది నెరవేర్చడంలో ఆయన కాయనేనాలి. ఆయనమాటలు ఎంత మెత్తగావుంటాయో చేతలు అంత వైతన్యవంతంగావుంటాయి: ఏదైనా భారీయెత్తున తలపెట్టడం, తలపెట్టింది నెరవేరేదాకా అవిరామంగా పని చేయడం ఆయన లక్షణాలు.

అందువల్లనే ఆయన హైదరాబాదులో స్టూడియో నిర్మిస్తున్నాడనగానే, పరిశ్రమ అంతా ఆసక్తితో కళ్ళెత్తిచూచింది. ఆ స్టూడియో తనకొక ప్రతిష్ఠను చేకూర్చేట్టు కృష్ణ రూపొందించగలడని పరిశ్రమ అనుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదు.

లాబొరెటరీ తప్ప, మిగిలిన అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా స్టూడియో నిర్మించాలని కృష్ణ సంకల్పమట. పెద్దపెద్ద ఫ్లోర్స్, ఎడిటింగ్ గదులు బోట్‌హౌస్ యూనిట్ వగైరా సౌకర్యాలన్నీ సమకూర్చాలని అనుకుంటున్నారట. స్థల నిర్ణయంకూడా జరిగిపోయిందని ప్రభుత్వం నుంచి అమోదం లభించడం ఒక్కటే జరగాలని అంటున్నారు.

ఈ స్టూడియో పూర్తయితే కృష్ణ, ఆయన నిర్మాణ సంస్థ, "పద్మాలయా" హైదరాబాదుకు తరలి వెళ్ళడం ఖాయం. అంతేకాక, కృష్ణకు సన్నిహితంగావుంటూ ఆయనమీద ఆధారపడి వున్న మిత్రులు, సంస్థలుకూడా హైదరాబాదుకు తరలి వచ్చు. అంటే, పరిశ్రమలోని ఒక పెద్ద భాగం మద్రాసుకు దూరమయ్యే అవకాశం వుందన్నమాట.

ఈనాడు కృష్ణ పరిశ్రమకు ఒక స్తంభం వంటివాడు. ఆయన తనకుతానుగా ఒక పరిశ్రమను ఏర్పరచుకున్నాడు. ఎన్. టి. ఆర్. తర్వాత ఎక్కువ మంది నిర్మాతలున్న నటుడు కృష్ణే! అందువల్ల

### సినిమా

ఆయన హైదరాబాదులో స్టూడియో వుండడంతో పరిశ్రమలోని పలువురు [illegible] తలు తమ సంస్థను తరలించుకొని [illegible]

ఇప్పటికే హైదరాబాదులో [illegible]

—కొరవ 10వ పేజీలో

# ప్రశ్నలు–జవాబులు

టి. రాధాకృష్ణమూర్తి, కొమ్మలపూడి

విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వర్ధచిత్రానికి ఏమిపేరు పెట్టారు?

• జస్టిస్ చౌదరి.

కె. ప్రసాద్ నెల్లూరు

ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం పాడిన తొలిచిత్రమేది?

• పద్మనాభం నిర్మించిన 'మర్యాద రామన్న' చిత్రంలో తొలిసారిగాపాడాడు. ఎస్. పి. కోదండపాణి ఈ చిత్రానికి సంగీత దర్శకుడు.

పి. శకుంతల నెల్లూరు

కృష్ణంరాజు డ్యాన్స్ మాస్టర్ కూడా లేకుండాకూడా బాగా నటించగలడంటారు-నిజమేనా?

• పాటకు 'స్టెప్స్' వేసివేసి అలవాటు పడివుంటారు కదా!

పి. రవీంద్ర నెల్లూరు

కృష్ణంరాజు నిర్మించే చిత్రాలలో ఇకనైనా బయటివారికి హీరో ఛాన్స్ ఇవ్వకూడదా?

• ఏం? ఆయనెందుకు నటించకూడదు?

కె. కామాక్షి దుప్పూరివారిపాళెం

రామకృష్ణ స్టుడియోలో రామారావు తన చిత్రాలకు తప్ప, ఇతరులకు అవకాశం ఇవ్వడెందువల్ల?

• ఆయన స్వంతచిత్రాలకే సరిపోతుంది.

వి. రాజేంద్రప్రసాద్ కరటంపాడు

రామారావు కుమారుడు హరికృష్ణ ఏ సినిమా తీస్తున్నాడు? నటించే చిత్రమేదైనా వుందా?

• ఇప్పటికి రామారావు సారథ్యంలో నిర్మించబడే అన్ని చిత్రాలకు హరికృష్ణ నిర్మాత. ఇప్పుడాయన నటించటంలేదు.

ఎ. వెంకటరత్నం కట్టక్రిందపల్లి


మాదాల రంగారావు విప్లవకారుడా?

• విప్లవం మాదాల ఊపిరి! ఇక ఊపిరే లేకపోతే ఎట్లా?

ఎం. సుకుమార్ చౌదరి మధ్యప్రదేశ్

భారతిరాజా అడ్రసు?

—కొరవ10 పేజీలో

# M/s Gokul & Co.,

NO. 8 OLD POST OFFICE ROAD ANNEX,

NELLORE—524 003. PHONE : OFF. 3634, RES. 4704.

ఆథరైజ్డు డీలర్సు : పీడాలు ఆయిల్సు, ఎస్కార్ట్ షాక్ అబ్జార్బర్సు మరియు MICARB కార్బ్యురేటర్లు.

1. ఎ. TIDE WATER OIL Co., వారిచే తయారుచేయబడిన ప్రఖ్యాత వీడాలు ఆయిల్సుకు నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు అనుమతి పొందిన డిస్ట్రిబ్యూటర్లు.

   బి. మాకు అన్ని రకముల ఆయిల్సు, గ్రీసులు అన్ని సమయములందు లభించును.

2. ప్రఖ్యాత ఎస్కార్ట్ షాక్ అబ్జార్బర్లు : అంబాసిడర్, ఫియట్ కార్లకు, జీపులకు, అన్నిరకముల మోటారు సైకిళ్లు, స్కూటర్లు, మోపెడ్సుకు అన్ని వేళలయందు లభించును.

ప్రత్యేకత: ప్రతి షాక్ అబ్జార్బరు ఫుల్ గ్యారంటీతో లభ్యమగును. చెడిపోయిన వాటికి వెంటనే రీప్లెసుమెంటు యివ్వబడును.

3. ప్రసిద్ధిచెందిన MIKUNI–JAPAN వారి సాంకేతిక సహకారంతో ఎస్కార్ట్సు కంపెనీవారిచే తయారుచేయబడిన ENFIELD BULLET కార్బ్యురేటర్లు అన్ని సమయములందు లభించును.

ప్రత్యేకత: 20-25 శాతం ఎక్కువ పెట్రోలు పొదుపును పొందండి.

ELEGANCE & ECONOMY

Ist Choice

NEW

# LUNA TFR PLUS



1. Adjustable handle bar to match individual riding postures.
2. Powerful Head lamp that cuts through fog and mist, and makes night driving a pleasure.
3. Reflectors-Power free bright spots for safe driving at night.
4. Broader tyres-Better road grip
5. Reserve fuel cock for 15 Km.
6. Foot Rest for easy travel.
7. Grarded Engine- Twin Stroke and air cooled, Reduce corrosion and gives long life to engine.
8. Rear Shock Absorbers for more comfort.
9. Grab Rail for better handling.
10. Sleek Low-Slung Design,

– AUTHORISED DEALERS –

## M/s Gold Fields

No. 8 Old Post Office Road,
NELLORE - 524 003.
Phone No. Offi. 3634, Res. 4704.

వాయిదాలపద్ధతిలో వస్తువులతోపాటు

# రూ. 30,000 ఉచిత బహుమతులు

★ ప్రతినెలా ఒక బహుమతిపొందే అవకాశం.

★ కోరుకున్న వస్తువులు ముందుగా పొందే అనేక విధానాలు.

★ గ్రూప్-1 అమరావతిలో సభ్యత్వములు స్వీకరించుటకు చివరితేది 2-5-82

★ ప్రథమ డ్రా తేది 9.5.82ది.

జయంతి మార్కెటింగ్ డివిజన్ నందలి గ్రూప్-1 అమరావతి వాయిదాల పథకము వివరములు.

★ సభ్యత్వపు విలువ ననుసరించి ప్రతినెలా రూ 50,75,100,150,200 250,300లు వంతున వాయిదాలు చెల్లించవలసి వుంటుంది. నెల్లూరు నందుమాత్రం రోజువారి వసూలు సౌకర్యం కలదు. సభ్యులసంఖ్య 200. కాలపరిమితి 20 నెలలు, ★ ప్రారంభమాసమున రూ.2,000, ప్రతి నెలా రూ. 1,000లు, చివరిమాసమున రూ. 3,000లు వంతున నగదు బహుమతులు మరియు 20వ నెలలో రూ. 7000లు పైగా విలువ చేసే అభినందన బహుమతులు కలవు. ప్రతి నెలా 5 గురికి ఎంపిక ననుసరించి ముందుగా వస్తువులు యివ్వబడును. ముఖ్యమైన వస్తువుల జాబితా:- డైనింగ్ టేబుల్సు, డ్రస్సింగ్ టేబుల్సు, సింగల్ & డబుల్ కాట్సు, సోఫాసెట్సు, కప్ బోర్డ్సు, ఫ్యాన్సు, టేప్‌రికార్డర్సు, వాటర్ హీటర్సు, ఎయిర్ కూలర్సు, మిక్సర్సు, టెలివిజన్సు, కుక్కర్సు, రిఫ్రిజిరేటర్సు, వాషింగ్ మెషిన్సు, స్టీలసామగ్రి, సైకిల్సు, మోపెడ్సు వగైరా.

# హారిణి మార్కెటింగ్ కాంప్లెక్స్

19-C. ట్రంక్‌రోడ్, నెల్లూరు-524001.
(ఆంధ్రబ్యాంక్ ఆవరణలో)

JHANSI ADVTS


Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1. (A. P.) India